జనగామలో రక్తదానం చేసిన దివ్యాంగుడు అమరేశ్వర్

జనగామలో మొక్క నాటి నీళ్లు పోస్తున్న పోకల జమున

పాలకుర్తిలో మొక్కలు నాటుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

చీటూరులో మొక్క నాటుతున్న అభినాష్

దేవరుప్పులలో కార్యకర్తలతో ఎర్రబెల్లి బైక్ ర్యాలీ


కొడకండ్లలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జనగామలో అన్నదానం నిర్వహిస్తున్న నాయకులు

నర్మెటలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బచ్చన్నపేటలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తరిగొప్పులలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

లింగాలఘనపురంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


కోమల్లలో పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జననేత కేసీఆర్‌కు హరిత వృక్షార్చన

- జిల్లావ్యాప్తంగా ఘనంగా ఉద్యమనేత కేసీఆర్ జన్మదిన వేడుకలు
- కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ నాయకులు

జనగామ, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. తీవ్ర వెన్నునొప్పితోనూ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో అధినేత కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి ఆత్మీయ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. తమకు రూ.200 నుంచి రూ.4 వేలకు పింఛన్ పెంచిన మహానేత కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా పట్టణానికి చెందిన ఇద్దరు వికలాంగులు స్వచ్ఛందంగా శిబిరానికి వచ్చి రక్తదానం చేశారు. హరిత వృక్షార్చనలో భాగంగా బీఆర్ఎస్ నాయకులు మొక్కలు నాటగా, ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవరణలో ఆటో రిక్షా యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు కేక్ కట్ చేశారు. జిల్లా మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో స్థానిక రాజరాజేశ్వరీ అనాథ వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. జిల్లా ప్రధాన ఆస్పత్రిలో డాక్టర్ సుధా సుగుణాకర్‌రాజు ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ బాపు కేసీఆర్ అని జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో మళ్లీ తిరిగి రాష్ట్రానికి సీఎం కావాలని, అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గత పది సంవత్సరాలలో కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి సాగు, తాగునీరు అందించి దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిపారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, మాజీ కౌన్సిలర్లు గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్‌రెడ్డి, పగిడిపాటి సుధా, పేర్ని స్వరూప, వాంకుడోత్ అనిత, గుర్రం భూలక్ష్మి నాగరాజు, బాల్దె కమలమ్మ, కర్రె శ్రీనివాస్, సమద్, ముస్త్యాల దయాకర్, బీఆర్ఎస్ నాయకులు వంటేరు శ్రీనివాస్‌రెడ్డి, ఉడుగుల నర్సింహులు, ఉల్లెంగుల సం దీప్, మామిడాల రాజు, యాకూబ్, సలీం, అష్టద్, ధర్మపురి శ్రీనివాస్, మాజీద్, సోషల్ మీడియా ఇన్‌చార్జి రాజు, బీఆర్ఎస్ మైనార్టీ విభాగం జనగామ టౌన్ అధ్యక్షుడు సలీంగు లాంబాయ్, నాయకులు మసియోద్దిన్, యాకూబ్‌పాషా, జహంగీర్ హుస్సేన్, రిజ్వాన్, అమీర్, మజీద్, అఫ్రోజ్, ఫజల్, అమన్, రాజేశ్, రాజ్‌కుమార్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మండలాల్లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

నర్మెట/లింగాలఘనపురం/రఘునాథపల్లి/జనగామరూరల్/బచ్చన్నపేట/తరిగొప్పుల/స్టేషన్ ఘన్‌పూర్/జఫర్‌గఢ్/కొడకండ్ల/చిల్పూరు, ఫిబ్రవరి 17 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం నర్మెటలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధాన చౌరస్తాలో కేకు కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు ఆమెడపు కమలాకర్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు నీరేటి సుధాకర్, గ్రామ అధ్యక్షుడు నక్కల రవి, మండల ఉపాధ్యక్షుడు చెప్పాల మహిపాల్‌రెడ్డి, బండి తిరుపతి రెడ్డి, బండి రాంరెడ్డి, చిర్ర మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్వీ గ్రామ అధ్యక్షుడు రాజు, మాజీ వార్డు సభ్యులు ముక్కెర మహేందర్, కన్నెబోయిన అంజయ్య, పొన్నం బాలకృష్ణ, బెడుదం సుధాకర్, పులి రాజు పాల్గొన్నారు. లింగాలఘనపురం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు కేకులు కట్ చేసి స్వీట్లు, పండ్లు పంచిపెట్టారు. కొందరు తమ పొలాల్లో కొబ్బరి, జామ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఏదునూరి వీరన్న, మాజీ ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి, మాజీ వైస్ఎంపీపీ చౌదరపెల్లి శేఖర్, నాయకులు గండి యాదగిరి, ఉడుగుల భాగ్యలక్ష్మి,గట్టగల్ల శ్రీహరి, గాదెపాక విష్ణు, వేముల శ్రీనివాస్,లింగాల వెంకటేశ్, వేముల శ్రీనివాస్, బోయిని యాకన్న,సుధీర్‌రెడ్డి, నల్ల రాహుల్, దండిగ మహేశ్ పాల్గొన్నారు. రఘునాథపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, కోమల్లలోని అంగన్‌వాడీ సెంటర్, ప్రాథమిక పాఠశాలలో బీఆర్ఎస్ నాయకులు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఇన్‌చార్జి కుమార్‌గౌడ్, మండల కోఆర్డినేటర్ ముసిపట్ల విజయ్, నాయకులు గూడ కిరణ్, బొంగు అయిలయ్య, తిప్పారపు బాబురావు, పెంట సుమన్, మేకల మురళి, తాల్లపల్లి పృథ్వీ, బండి ప్రేమ్‌కుమార్, వేల్పుగొండ నర్సింహులు, గైని శ్రీనివాస్, బండి యాకస్వామి పాల్గొన్నారు. జనగామ మండలం పెంబర్తిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరగోని యాదగిరి గౌడ్, గ్రామ అధ్యక్షుడు చినబోయిన నర్సయ్య కేకు కట్ చేసి పంపిణీ చేశారు. చీటకోడూరులోని పంచకోసు రామలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేసి కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బాల్దె సిద్దిలింగం, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు చినబోయిన రేఖారాజు, ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి, పాశం రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ ఎలబోయిన కొమురయ్య, మూల రవి, నాయకులు ప్రేమ్‌సాగర్, రాజు యాదవ్, బాలు, శ్రవణ్, రజాక్, ఎల్లయ్య, సంపత్, కుమార్ పాల్గొన్నారు. మరోవైపు యశ్వంతాపూర్‌లోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు చినబోయిన రేఖ పూజలు చేశారు. కేసీఆర్ పేరున 71 నిమ్మకాయల దండను అమ్మవారికి సమర్పించారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, సొసైటీ చైర్మన్ పూర్ణచందర్ కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కొడవటూరు, లింగంపల్లి, ఆలీంపూర్ గ్రామాల్లో స్వీట్లు పంచారు. కొడవటూరు సిద్ధేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బావండ్ల కృష్ణంరాజు, వేణుగోపాల్, మహేందర్‌రెడ్డి, మద్దికుంట రాధ, ఆజాం, బాల రాజు, ఫిరోజ్, కనకయ్యగౌడ్, చారి, దస్తగిరి, సిద్ది రాంరెడ్డి, కరుణాకర్, నర్సింహులు, ప్రతాప్‌రెడ్డి, నర్సిరెడ్డి, అనిల్‌రెడ్డి, కైసర్, ఉపేందర్‌రెడ్డి, జావిద్, నరేందర్, షబ్బీర్, కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. తరిగొప్పుల మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో నాయకులు కేకు కట్ చేశారు. అక్కరాజుపల్లిలో మాజీ ఎంపీపీ జొన్నగోని హరితాసుదర్శన్ గౌడ్ నేతృత్వంలో అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి చిలివేరు లింగం, గ్రామ అధ్యక్షుడు అంకం రాజారాం, మాజీ జడ్పీటీసీ ముద్దసాని పద్మజ వెంకట్‌రెడ్డి, అర్జుల సంపత్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు దామెర ప్రభుదాస్, బీరెడ్డి జార్జిరెడ్డి, అర్జుల రమ, బెల్లం రాజు, ముక్కెర బుచ్చిరాజ్ యాదవ్, నూకల కృష్ణమూర్తి, భూక్యా రవి, జూంలాల్ నాయక్, చెన్నూరి ప్రమీల, తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్, చెన్నూరి సంజీవ, వంగ రామరాజు, సాయిల్ల రాజు, ఏడెల్లి శ్రీనివాస్ రెడ్డి, సిద్దిని మహిపాల్, పాండ్యాల రాజు, సుంకరి రాజయ్య, తాళ్లపల్లి పోషయ్య, బత్తిని సురేందర్, మాల్యాల సుధీర్, ఖాతా టోని, కుమార్ పాల్గొన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రవి, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ చందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తాటికొండ సురేశ్‌కుమార్, ఇనుగాల నర్సింహ రెడ్డి, కుంభం కుమార్, కనకం గణేశ్, హీరా సింగ్, తాటికొండ అనిల్, మునిగల రాజు, పగిడిపల్లి వెంకటేశ్, జింక భిక్షపతి, గుండె రంజిత్, గుర్రం శంకర్, పులి శ్రీను, బత్తిని రాజేశ్, కలకోల శివ, గాదె రాజు, బంగ్లా శ్రీను పాల్గొన్నారు. జఫర్‌గఢ్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు కేకు కట్ చేసి పండ్లు, మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు సింగారపు శ్రీధర్, రాజు, మండల కోఆప్షన్ మాజీ సభ్యుడు ఎండీ నజీర్, రైతుబంధు సమితి మండల మాజీ కోఆర్డినేటర్ కడారి శంకర్, నాయకులు బాషబోయిన అనిల్, అన్నబోయిన సంపత్, శ్యామ్, మాడరాజు సంతోష్, నరేశ్, నాగరాజు, రమేశ్, నరసయ్య, సత్యనారాయణ, యాకనాదం, సముద్రాల సర్వయ్య, నల్లతీగల రాజు పాల్గొన్నారు. కొడకండ్లలోని బీఆర్ఎస్ కార్యాలయంలో కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు సిందె రామోజీ అధ్వర్యంలో పీహెచ్‌సీలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. సొసైటీ వైస్ చైర్మన్ మేటి సోమరాములు, మాజీ మార్కెట్ చైర్మన్ పేరం రాము, నాయకులు బాకీ ప్రేమ్‌కుమార్, దేశగాని సతీశ్, మసురం వెంకటనారాయణ, జక్కుల ప్రభాకర్, భూక్యా మంగ్యానాయక్, బాబర్ పాల్గొన్నారు. చిల్పూరులోని పల్లెప్రకృతివనంలోని కేసీఆర్ విగ్రహానికి నాయకులు పాలాభిషేకం చేశారు. పార్టీ మండల ఇన్‌చార్జి మాలోత్ రమేశ్‌నాయక్, మాజీ మార్కెట్ డైరెక్టర్ బత్తుల రాజన్‌బాబు, రంగు రవి నేతృత్వంలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో మోకాళ్లపై మెట్లు ఎక్కి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగు హరీశ్, మాజీ సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, తోకల దీవాకర్‌రెడ్డి, లోడెం రజితారవీందర్, మాజీ ఎంపీటీసీలు మాచర్ల ప్రవీణ్, కలుకొల్ల చొక్కయ్య, శాగ వెంకటేశ్వర్లు, గాలి ప్రవీణ్, మాధవరెడ్డి, రాజునాయక్, యాదగిరి, నారగోని రాజుగౌడ్, రంగు రవి, ఎడ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాలకుర్తి, దేవరుప్పలలో ఎర్రబెల్లి నేతృత్వంలో వేడుకలు

పాలకుర్తి/దేవరుప్పుల, ఫిబ్రవరి 17 : తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను పాలకుర్తి, దేవరుప్పుల మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఘనంగా నిర్వహించారు. కేకులు కట్ చేసి పాలకుర్తిలో వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేసి మొక్కలను నాటారు. ఎర్రబెల్లి మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలు ఆనందంతో ఉన్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎన్నికలకు ముందు చెప్పిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు పాము శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కడుదుల కర్ణాకర్‌రెడ్డి, ఎండీ అఫ్రోజ్, మాటూరి యాకయ్య, కారుపోతుల వేణు, చెరిపెల్లి విజయ్‌కుమార్, చింతకింది ఉపేందర్, కటారి పాపారావు, ఎండీ నాసర్, ఎడవెల్లి కృష్ణ, పంగ సైదులు, కోల లక్ష్మణ్, నారాయణ, బానోత్ మహేందర్, లకావత్ సురేశ్, దొంతమల్ల గణేశ్, గుండెవెని శ్రీకాంత్, లావుడ్యా దేవేందర్, ఎండీ ఇమామ్, కమ్మగాని వెంకన్న, ఎండీ రఫీ, గుగ్గిల్ల ఎల్లయ్య, బొలగాల శ్రీనివాస్, వాసురావు, రామస్వామి, ముత్తోజు రాము, కర్ర రవీందర్, పొన్నం యాకయ్య పాల్గొన్నారు. అనంతరం దేవరుప్పులలో పార్టీ కార్యకర్తలకు హెల్మెట్లను ఎర్రబెల్లి అందించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్లు దోహదపడుతాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్, ఈదునూరి నర్సింహారెడ్డి, బస్వ మల్లేష్, ఏల సుందర్, కొల్లూరు సోమయ్య, ధరావత్ రాంసింగ్, జోగు సోమనర్సయ్య, కొత్త జలేందర్‌రెడ్డి, వంగ అర్జున్, హనుమంతు, మహేశ్, కిష్టయ్య, ఖాసీం, కోతి ప్రవీణ్, పద్మ, అబ్బయ్య, నవీన్, పైండ్ల రవి, గడ్డం రాజు, బూత్కూరు అశోక్‌రెడ్డి, నక్క రమేశ్, గొడిశాల మల్లేశ్, బొందుగుల సోమయ్య, తీగల సత్తయ్య, రాజన్న, నాగేశ్ పాల్గొన్నారు

పాలకుర్తిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో కేక్ కట్ చేసి నాయకులకు తినిపిస్తున్న ఎర్రబెల్లి

స్టేషన్‌ఘన్‌పూర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


జఫర్‌గఢ్‌లో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిల్పూరులోని వేంకటేశ్వరాలయం వద్ద కేక్ కట్ చేస్తున్న నాయకులు

జనగామ మండలం పెంబర్తిలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I THOUTAM BHAGYALAKSHMI (Old Name) H.No. 2-10-206, Kummariwada, Near Pingili College, Waddepally, Hanumakonda Dist. T.G., have changed my name from THOUTAM BHAGYALAKSHMI to THOUTAM BHAGYA LAXMI (New Name) W/o THOUTAM RAMBABU.

NTW-6555

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

18 నుంచి మరోసారి ఇంటర్ ప్రాక్టికల్స్

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 17 : జిల్లాలోని ఇంటర్మీడియట్ జనరల్, ఒకేషనల్ విభాగం విద్యార్థులకు ఇటీవల నిర్వహించిన ప్రాక్టికల్స్‌కు హాజరుకాని విద్యార్థులకు ఈ నెల 18 నుంచి 22వ తేదీ వరకు మరోసారి అవకాశం కల్పించినట్లు డీఐఈవో కే జితేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా కేంద్రంలోని ధర్మకంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో ఎడ్యుకేషన్)లో ప్రాక్టికల్స్ జరుగుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు తమ హాల్ టికెట్స్‌ను సంబంధిత కళాశాలల్లో తీసుకొని రావాలని సూచించారు.

కోళ్ల ఫాం అనుమతులు రద్దు చేయాలి

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 17 : మండలంలోని రంగరాయ గూడెం ఎస్సీ కాలనీ సమీపంలో నిర్మిస్తున్న లేయర్ కోళ్లఫామ్ అనుమతులు రద్దు చేయాలని గ్రామస్తులు అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్‌ను కోరారు. ఈ మేరకు సోమవారం వారు వినతిపత్రాలు అందించారు. జనసేన నాయకుడు గాదె పృథ్వీ మాట్లాడుతూ దళితవాడ సమీపంలో జన వాసాలకు 300 మీటర్ల దూరంలోనే నిబంధనలకు విరుద్ధంగా కోళ్ల ఫామ్ నిర్మిస్తున్నారని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి ని ర్మాణాన్ని ఆపాలని కోరారు. కార్యక్రమంలో గాదెపాక అనిల్‌కుమార్, గజ్జి దయాకర్, రడపాక రంజిత్‌కుమార్, కల్యాణ్, శ్రీను, ప్రభాకర్, తాటికాయల రంగ య్య, మంద రాజశేఖర్ పాల్గొన్నారు.

సమస్యలను పట్టించుకోని డీఈవో

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 17 : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎం రమేశ్ నిర్లక్ష్యం సరికాదని డీటీఎఫ్ నాయకులు ఆరోపించారు. సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇప్ప రాంరెడ్డి, వి దినాకర్‌రెడ్డి మాట్లాడుతూ గూడూరు జడ్పీహెచ్ఎస్‌లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ జీ వెంకటేశ్వర్లుపై సస్పెన్షన్‌ను ఎత్తివేసి పునర్ నియామకం చేయడం లేదన్నారు. హెచ్ఎం బత్తిని చొక్కయ్య ఉద్యోగ విరమణ పొంది ఐదు నెలలవుతున్నా పెన్షన్ ప్రపోజల్ పంపించకుండా కాలయాపన చేయడం సరికాదని డీఈవోకు వినతిపత్రం అందించారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో సన్నబియ్యం సేకరణ కేంద్రం ప్రారంభం

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 17 : మండల కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ గోదాము వద్ద సన్నబియ్యం సేకరణ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ సోమవారం ప్రారంభించారు. ఐదు వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములో జిల్లాకు సరిపడేలా 25 శా తం బియ్యాన్ని ఇక్కడ నిల్వ చేయొచ్చన్నారు. రైస్ మిల్లర్ల నుంచి నాణ్యమైన సన్న బియ్యాన్ని సేకరించి, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేస్తారని రోహిత్‌సింగ్ వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ టెక్నికల్ మేనేజర్ బాలకృష్ణ, సివిల్ సప్లై డీటీ శ్రీనివాస్, మేనేజర్ కృష్ణ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, రూరల్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బెలిదె వెంకన్న, ప్రధాన కార్యదర్శి బెలిదె సతీశ్, ఉపాధ్యక్షుడు పెండ్లి సంపత్, కొశాధికారి మెతుకు సందీప్, చిలగాని భిక్షపతి, గోళి రాజశేఖర్ పాల్గొన్నారు.

సన్న బియ్యం సేకరణను ప్రారంభిస్తున్న రోహిత్‌సింగ్

కొడవటూరు నుంచి జేబీఎస్‌కు బస్సు సర్వీసు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 17 : మహాశివ రాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని కొడవటూరు ఆలయం నుంచి హైదరాబాద్ జేబీఎస్ వరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి తెలిపారు. సోమవారం బస్సు సర్వీసును కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు హరీశ్, గ్రామ నాయకులతో కలిసి ప్రారంభించారు. మల్లారెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు బస్సు సర్వీసును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి ఓంనమఃశివాయ, పాలకమండలి డైరెక్టర్లు రామకృష్ణ, శివరాములు,శ్రీనివాస్, వెంకటయ్య, భిక్షపతి, రమేశ్, భాస్కర్, తిరుపతిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రాజయ్య, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణాకు పోలీసుల అడ్డుకట్ట

దేవరుప్పుల, ఫిబ్రవరి 17: మండలంలోని వాగు పరీవాహక ప్రాంతాల నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేయకుండా పోలీసులు అడ్డుకట్ట వేయిస్తున్నారు. దేవరుప్పుల శివారు దాదాసాహెబ్ కాలనీ ప్రాంతాల్లో ఇసుకను తరలించే దారిని గుర్తించి సోమవారం పొక్లెయిన్‌తో మట్టిని పోయించి దారిని మూసివేయించారు. ఎస్సై సృజన్‌కుమార్ మాట్లాడుతూ వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలించేందుకు వీలు లేకుండా దారులను మూసివేయిస్తున్నామని తెలిపారు. అనుమతులు లేకుండా ఎవరైనా ఇసుక తరలిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట కానిస్టేబుళ్లు శ్రీనివాస్, మసూద్, అశోక్ ఉన్నారు

మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో

పాలకుర్తి, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలో ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభమయ్యే మహా శివరాత్రి జాతర బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవో డీఎస్ వెంకన్న సోమవారం పరిశీలించారు. తహసీల్దార్ పొట్టబత్తుల శ్రీనివాస్‌తో కలిసి శ్రీ సోమేశ్వరాలయంలో ఆలయ ఈవో సల్వాది మోహన్‌బాబును వివరాలను అడిగి తెలుసుకుని సలహాలు సూచనలు చేశారు. ఆర్డీవో వెంకన్న మాట్లాడుతూ ఆలయంలో జరుగుతున్న పనులను నాణ్యతగా చేయాలని ఆదేశించారు. ఈ నెల 22వ తేదీలోపు జాతర ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగు నీరు, చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలన్నారు. పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించారు. వారి వెంట ఎస్సై పవన్‌కుమార్, ఆర్ఐ రాకేశ్, ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య ఉన్నారు.


జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్డీవో వెంకన్న, అధికారులు

ఈజీఎస్ పనులపై ప్రజావేదిక

పాలకుర్తి, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఈజీఎస్ ప్ర జా వేదిక నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ దృష్ట్యా ప్రజావేదికను ఎంపీడీవో ఆవుల రాములు అధ్యక్షతన నిర్వహించారు. అదనపు డీఆర్‌డీవో చంద్రశేఖర్ మాట్లాడు తూ 2023-24 సంవత్సరానికిగానూ ప్రజా వేదిక నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ఎస్ రవీందర్, ఎస్ఆర్‌పీ గంగరాజు, డిస్టిక్ విజిలెన్స్ అధికారి సంధ్యారాణి, క్వాలిటీ కంట్రోలర్ రాజవర్ధన్‌రెడ్డి, ఏపీవో అంబాల మంజుల పాల్గొన్నారు.

బోధకాలు వ్యాధిగ్రస్తులకు కిట్ల పంపిణీ

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 17 : మండలంలోని శివునిపల్లి ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలోని బోధకాలు వ్యాధిగ్రస్తులకు సోమవారం ఎ